శ్రీ మాత్రే నమః

శబ్దప్రసాదః

(ఔషధి భూమిక యనెడి ప్రథమ భూమిక)

వైద్య పదార్థ బోధక నిఘంటువు.

మొదటి కూర్పు

1000 ప్రతులు

గ్రంథకర్త:

రాణీ వెంకటాచలపతి ప్రసాదశాస్త్రి.

1930

వెల రు. 3-4-0

యువ ప్రచురణ

భారతినుండి పునర్ముద్రితము

బి యన్ కె ప్రెస్, మద్రాసు

ఉపోద్ఘాతము.

నమో వైద్యవిద్యాసంప్రదాయకర్తృభ్య ఆత్రేయాది పరమర్షిభ్యో మునిభ్యో మహద్భ్యో గురుభ్యః.

ఆయుర్వేదవైద్యసనాభులారా! ఆంధ్రవైద్యసోదరులారా!

ఇష్టదేవతాస్మరణానంతరమున వక్ష్యమాణరీతిని తమకొక విజ్ఞప్తిని జేయుచున్నాడ; అనన్యమనస్కులై యద్దాని నవధరింపుడు.

1. నేను చిన్ననాటనుండియు, దిగంతవిశ్రాంతసచ్చరిత్రులును, అస్మత్తాతపాదులును, జ్యోతిష-వైద్య-వైయాకరణ-మంత్రశాస్త్రాదులయం దపారప్రజ్ఞాధురీణులును, ,,దైవజ్ఞసార్వభౌమ-సర్వతంత్రస్వతంత్ర-సాంఖ్యాచార్య ,, ఇత్యాద్యనేకపదలాంఛితులును, మాంతాచార్యులును హరితాన్వయులు నగు రాజ్ఞీనృసింహమహాగ్నిచయనులవారిచే వినీతుడనగుటం జేసి గంగోదకన్యాయముగా నాకలబ్డిన తద్విద్యాగంధముచే సజ్జనోపదిష్టంబగు లోకోపకారమొనరింపం జేయబూని యట్టియుపకారము శాశ్వతస్మరణీయముగా నుండ నుల్లాసమొంచించి ,, శబ్దప్రకాశము ,, అను పేరిట నొక గ్రంథరాజమును రచించి ,,నసాహసమనారుహ్య నరో భద్రాణి పశ్యతి ,, యను నార్యోక్తిచే సాహసించితి. బహుప్రయా

పలితకేశము

పలితకేశము

"వేళ కన్నంబు దినుటయు, వేగులేచి
చేనుచెట్లు విచారించు చింత లేక
పోయినను బోని, గడ్డంబు గాదరుకొనగ
క్షౌర మొనరించుకొననైన దీరలేదె?

తలపయి దువ్వెన మెదలిన
పొలకువ గనుపింప దెపుడు, పూర్ణంబుగ ట్రం
కుల గూరియున్న దుస్తులు
వెలుగుం గనబోవు పెండ్లిపిలుపులనాడుఁ

పగలు ప్రొద్దస్తమానము పడకపైన
బుస్తకము లిరుప్రక్కల బారలు చుండ
జదువు చదువని యొండెద్ది సరకుగొనక
తలుపు బిగియించుకొన్న నాతరమె పిలువ?

ఏది యెటు లున్న, దినగండ మింక నొకటి
పిలువ వచ్చిన గొంతుక నులిమి వేయు
నంత కోపంబు సన్యాసులైన మేలు,
ఎంత పొరపాటు సంసారియింట బుట్ట?

ఆదిమత్వము మీయందు నలరెనేమొ !
మానవద్వేష మెక్కంత మఱని బడెన ?
నాగరకజీవనము కొన్ని నాళ్లనుండి
వదలితిరి లేక మిమ్మది వదలెనొక్కొ ?

కవులు సౌందర్యరసపిపాసువు లటంచు
జెప్పితిరి మీ రొకప్పడు చిత్త మలర ,
అట్టి రమణీయతాప్రీతి యట్టితలపు
లెటుల నావిరియైపోయె నింతలోన ?''

అని తన యభిరుచి దెల్పుచు
అని యననటు నన్ను దాకనాడుచు గోపం
బున కెడమీయని చిరునగ
వొనరిచి నను విగతబాణు నొనరిచె సతియున్

కన గ్రంథంబుల నోటుబుక్కుల దిరస్కారంబు సూచింప ది
గ్గున నొక్కుమ్మడి సందిటన్ జవిరి ప్రోగుంబెట్టె మేజాపయిన్
వినయాచ్ఛాదనరక్షితంబగు దురావేశంబు వీక్షించి స్త్రీ
జననైజంబు ప్రతిక్రియారహితచేష్టానైపుణిన్ మెచ్చితిన్

పలితకేశము

ఏమనుకొందునో యనుచు నింతల నంతల దారసిల్లి నా
మోమున గోపచిహ్నములు మోసిడకుంటకు సంతసించుచుం
గామిని నీరముఁ బురుసు కత్తిని సబ్బును దర్పణంబు దా
నే మును సిద్ధపెట్టి యికనేని కడంగుడు 'షేవు' కంచనఁ

ఆననము నద్దమున గాంచ, నతివపోడుపు
లన్నియు సహేతుకములుగ నాత్మదోచె,
బురుసు గడ్డంబుపై బెట్టి నురుగుదేర
నెరుముచుంటిని, భావంబు తరుగుచుండె

దారింబోయెడు బాటసారి యితర ధ్యానంబునం దుండ, గా
ల్జారఁ మేల్కనురీతి నామనము స్వేచ్ఛాపుష్పకం బెక్కి ది
క్పారంబుల్ కడముట్టుచుండగ హఠాద్భంగంబు చేకూరె, గ
న్నారం గాంచితి తెల్లనైన యొక కేశాంకూరముఁ మీసలఁ.

భరముగ గుండెలో నెగిరి పడ్డటు లయ్యెను, జవ్వనంపు బం
గరు కల లెల్ల రెక్కలెదుగం బరతెంచెడు పక్షిశాబముల్
కరణి గులాయముఁ విడుట కన్నుల గట్టె, క్షణంబునఁ మనో
హరమగు జీవితాంబరము నంబుదకశ్మలమై కనంబడెఁ

పలితకేశము

విరియు రేకుల మంచుతుంపురులు జార
బ్రొద్దువొడుపున జలిగ్రాగు పూవునందు
జీడపురు వొందు చేరిన జాడ తోచె
మీసమున దెల్ల వెంట్రుక మోసుగాంచ.

మున్ను ఎన్నెన్నొ మార్లు మోమోట లేక
కత్తిరించితి మీసంబు, కలుగ వెట్టి
మార్పు లాందోళనంబులు మానసమున,
అది నిరర్థకపరభృత మనుచునుంటి

ఒక్కొకప్పుడు ఎందుకు నోదవనట్టి
యల్పవస్తువె ప్రముఖమౌ నదనుబట్టి
నల్ల వెంట్రుక మొట్టిక తెల్లనౌట
సకలమానవ దుర్వార శత్రు వయ్యె

చెలి యది గాంచి నం బరిహసించునొ? రేమొ! జపాసుమాంతరో
జ్జ్వలమధురాధరాంచల లసన్మృదుహాసము మందగించునో!
యలుకువ చూపి వచ్చె ముసలాత డటన్న నిరాకృతిన్ ననుం
జులకన సేయునో యనుచు స్రుక్కి నిమేషము, ధైర్యమూనితిన్.

ఏమి పోరపొచ్చె మెరుగక యిన్నినాళ్లు
ఆలుమగలము దాంపత్య మనుభవింప
బానకములో న బుడకట్లు వచ్చినావె
తెల్ల వెంట్రుక, నీతస్సదియ, నేడు

దానిని గాంచినయంత నె
మానసమున ద్వేషవహ్ని మల్లడిగొన నే
బూనితి జేతం గత్తెర
ఖూనీసేయంగ దొడరు క్రూరునిభంగిన్

"ఆకుమరంగు పండటుల నక్షులకుం గనరాక యొంటివై
నా కను బ్రామి మాటున మనం దలకొంటివె యిన్నినాళ్లు, నా
సాకతమైన నెంచవు, విచారము లేక వధింతు నంచు నే
వాకొని కత్తిరింప, నది పాయక లోపలజిక్కి వ్రేలుచున్.

నను గని "యో వెడంగ, యిది న్యాయమె యొంటరినైన నన్నులో
గనికర మేమి లేక చిరు కత్తెర నొత్తితి వంత బోయెనే?
దినదిన జృంభమాణమయి తేజు దొలంకెడు మచ్చరిర వ
ల్లిని మొదలంట గోసి వెడలింపగ సాధ్యమె యెట్టివానికిన్?

అగ్నిమేడి 82 లో నులితడ ; 30 లో అగ్నిమేడిభేదము 82 లో ఒద్ది ; 30 లో మాంచిపత్రి 82 లో స్థౌణేయకము ; చెంగలువ = ఎర్రకలువయని కొం. గాని. 30 లో రెండును వేర్వేరుగావ్రాయబడెను ; 30 లో పుల్లమామిడి 82 లో అడవిమామిడి (పుల్లమామిడి కూడాయిచట వేరుగా చెప్పబడెను ;) 30 లో పుల్లమామిడి నామముల కర్థము ఇతరత్ర తుమ్మెదమామిడిగా చెప్పబడుచున్నది; 30 లో తేలుమణిచెట్టు నామలలో జనపమొక్క నామలు సాంకర్యము చేయబడినవి. యథా:—శణపుష్పీబృహత్పుష్పీ సైవోక్తాశణ ఘంటికా । మహాశణామాల్యపుష్పాకామనీ కటుతిక్తకా ॥ ఇతి ; పెద్దవేముపేర్లలో కరివేప-తూరకవేప పేర్లుకలసియున్నవి: 30 లో కాంచనక్షీరి-సర్వక్షీరుల నామలయందు 82 యందలి రెడ్డి (వారి) నానుబ్రాలయొక్క పదములు సాంకర్యముచేయబడినవి ; 30 లో నల్లవట్టివేరు పేర్లు 82 లో కురువేరుపేర్లతో కలిసియున్నవి: కాకిచెరుకు = గొలిమిడి. అని కొం. గాని చెఱకుభేదమని 30 లో నున్నది ; కానరచెట్టుయొక్క పర్యాయపదములు 80, 30 లలో వేర్వేరుగా గానవచ్చుచున్నవి దీనిని 82, 78 లలో కాచిచెట్టుగావ్యవహరించిరి ; 30 లో కానరచెట్టుపేర్లు గురివెందపేర్లతో చాలవరకు సరిపోలియున్నవి ; హింతాళము (ఈతచెట్టు) నకున్నూ అక్షోటమునకున్నూ నామసాదృశ్యము బహుగా గానబడుచున్నది ; 30 లో తక్కిలిచెట్టుపేర్లు పిన్నకానుగుపేర్లతో కలిసియున్నవి. యథా:-

అనుచు దిరస్కరింపరవయ్యైన మనంబున జిన్నపోక రె
క్కొని యది పల్కె "మిమ్ము నన గూడదుగాని కవిశులౌట, మీ
రనినటు నేను నల్పతరమైన, ననుం బరిమార్ప లేని మీ
ఘనతయు బుద్ధివైభవవికాసము లంతకు దక్కు వేగదా ?

మాటకుఁ మాట తర్కంబు మదులుదాటు,
నుడుకుమాటల నేమి ప్రయోజనంబు ?
కాలసమ్రాట్టు నిత్యకైంకర్యమందు
మెలగుచుండుట ఘనులము మేము కామె ?"

కనివిని యెరుగని వెంట్రుక
మొననిక్కను డంబురంబు మురళింమటలున్
వినివిని యచ్చెరువందుచు
బనిదోపక యుంటి రిచ్చవడినవిధానన్.

"కనుమోయీ, యిల రాజ్యభోగములు సౌ
ఖ్యంబుల్ గృహారామముల్
ధనధాన్యంబులు బంధుమిత్రులును గాం
తాపుత్ర సౌభాగ్యముల్

పౌనరన్, సర్వమ్ము శాశ్వతం బని తృషా
    లోలాంతరంగంబునన్
దినముల్ పుచ్చెడు మూఢమానవునకున్
    దీపంబు నందిచ్చెదన్

చెలువలు ప్రేముడింగదుము చిక్కని కౌగిళులన్ సుఖించి ని
చ్చలు మధురాధ రామృతరసంబున మత్తిలి యౌవనంబుని
శ్చల మని యెంచ కామపరిచర్య యొనర్చుచు భావికాలచిం
తలు తలపెట్టబోని పశుతత్త్వ నినిద్దుర లేప వచ్చితిన్.

కాలరథప్రచార మొక ఖండని మేషము నాగ బోదు భూ
పాలుని యాజ్ఞకుం, బరమభక్తుని మ్రొక్కుకు, దిక్కులేని చం
డాలుని కంటినీటి కెరటాలకు, గాలమమూల్యమోయి, యా
కాలుడు రాకమున్నె వెదుకందగు విస్మృతజీవితార్థముల్

ధనధాన్యంబులు కూడబెట్టి కుడువన్ దానంబు సేయన్ మనం
బున రాకున్కి శ్రమంబె నీకు దుదకుం బ్రోగౌను, ని ల్లెందరో
ధనికుల్ దాచిన పెన్నిధుల్ పరులచేతం జిక్కి భోగింపరే?
తిను, వెచ్చింపుము, దానమిమ్ము ప్రమిదన్ దీపాంకురంబుండగన్,

సంకేతసూచిక.



సంఖ్యాసంకేతములు.

1 అత్రిసంహిత
2 అమరకోశము
3 అమరటీక
4 అమరటీకా నీలకంఠుడు
5 ,, భరతుఁడు
6 ,, భానుదత్తుడు
7 ,, మధురేశుడు
8 ,, రమానాథుడు
9 ,, రామాశ్రమి
10 ,, రాయముకుటుడు
11 ,, సారసుందరి
12 ,, సుభూతిస్వామి
13 ,, క్షీరస్వామి
14 అర్కప్రకాశము
15 అరుణదత్తుడు
16 ఉణాదికోశము
17 ఏకాక్షరకోశము
18 కాళికాపురాణము
19 కుసుమావళీటీక
20 చక్రపాణిదత్త(కృత) ద్రవ్యగుణము
21 ,, సంగ్రహము
22 చరకము
23 చికిత్సాక్రమ కల్పవల్లి
24 జటాధరుడు
25 జయదత్తుడు
26 డల్హణుడు
27 త్రికాండశేషము
28 ద్రవ్యాభిధానము
29 ద్విరూపకోశము
30 ధన్వంతరినిఘంటువు
31 ధరణి
32 నానార్థకోశము
33 పర్యాయముక్తావళి
34 పరిభాషాప్రదీపము
35 ప్రయోగరత్నాకరము
36 ప్రయోగామృతము
37 బృహత్సుశ్రుతము
38 భరతద్విరూపకోశము
39 భర్తృహరి
40 భావప్రకాశము

ఎందరు నెందరో మహితు లీయిల బుట్టియు గిట్టినారు, వా
రందర పాదలాంఛనము లంకితమయ్యె యశఃపథంబునన్,
ఇందనుకన్ సగంబు గతియించెను జీవిత, మే మొనర్పకే
ప్రమందిన నేమి నిల్చును ధరం బెనుదోసెడు బూది దప్పినన్?

ధనము గడింపవచ్చు, సతతంబు సుఖింపగవచ్చు, జీవితం
బున నివియే సమస్త మన బోలునె? యిందుల గాటిగేటు దా
టిన గౌరయాన దెయ్యది? గడించినజ్ఞాన మె య్యాత్మ నంటి వ
చ్చును బరలోకమందయిన, జొప్పరివై చరియింప మేలగున్

దైనికావశ్యకంబులు తక్కువైన
జ్ఞానసంపాదనమునకు గాల మబ్బ,
పూరిగుడిసెల నివసించి పూర్వఋషులు
ఉపనిషచ్ఛాస్త్రముల బ్రజ కొసగలేదె?

ఆసలు పెంచి తీర్చుకొన వర్షము నెట్టులో సంగ్రహించు నా
యాసముతోడ జీవితము నంతయు బుత్తువు, నిదుచర్య వ్య
త్యాసములేని యంత్రగతి యా, జననంబును బెండ్లి బిడ్డలున్
గ్రాసనివాస, మంత దుదగాంచు జరిత్రము మృత్యుపూర్తిగన్.

84 సారసుందరి
85 సిద్ధయోగము
86 సుశ్రుతము
87 సుశ్రుతటీకా(డల్హణుడు)
88 సూర్యసిద్ధాంతము.
89 హలాయుధనిఘంటువు
90 హారావళి
91 హారీతుడు
92 హారీతోత్తరమందు అత్రి
93 హేమచంద్రుడు
94 హేమాద్రి (వానిచే చేయబడినటీక)
95 క్షారపాణి

వర్ణసంకేతములు.

*అ. అధ్యాయము; అరవభాష
అ. చి. అతిసారచికిత్స
అను. అనుమేయము
అనే. అనేకార్థవర్గు
* ఇం. ఇంద్రియస్థానము; ఇంగ్లీషుభాష.
ఉ. ఉత్తరస్థానం; ఉత్తరతంత్రము
కర్. కర్పూరాదివర్గు; కర్ణాటకభాష
కల్ప. కల్పస్థానము.
కాం. కాండము
కొం. కొండరిమతము
గ. గణము
గు. గుడూచ్యాదివర్గు
గుజ. గుజరాతీభాష
చి. చికిత్స; చికిత్సాస్థానం
చూ. చూడుడు
టీ. టీక
త్రి. త్రిలింగములు
ది. దివ్యౌషధి
న. నపుంసకలింగము
ని. నిదానస్థానము
ని బ. నిత్యబహువచనము
ప. పఠాంతరము
ప్న. పుంలింగ, నపుంసకలింగములు
ప్ర. ప్రయోగము
ప్స. పుంలింగస్త్రీలింగములు.
పు. (సంస్కృతపదమునకు పరమందున్నయెడల) పుంలింగము; (సంకేతమునకుపరమందున్నయెడల)పుష్పవర్గు.

నాటినుండియు నేటికి నాకు దెలియ
నట్టి రాజులు రాజ్యంబు లవని లేవు,
అరసినంతకు నొక్క సత్యంబు గలదు
జనుల బాధించు నృపుని రాజ్యంబు గూల.

ఈ ప్రబోధమెల్ల నితరులకే యని
యనకు, నీకు నైత మన్వయించు,
బరహితోపదేశ పాండిత్య మని రెంతు
వేని, దాన నాకు హాని లేదు

పది పదునాల్గు వర్షముల పాటు కలంబును ముట్టకే సుఖా
స్పదమును నిర్విచారమగు వ్యర్థపు సోమరి జీవితంబు నీ
కొదవెను, నేనుగూడ మొనయొత్తితి, నిద్దుర మేలుకొమ్ము, నీ
యెద జిగిరించు భావముల కిమ్ము మనోహరరూపసంపదల్.

ఒక వేళం బమనైదువత్సరములన్ యుష్మద్ఘురీపూర మిం
కక యున్నం బదివేలు, గాలిబయలం గంపించు దీపంబుగా
దొకొ జీవాత్మ, యవజ్ఞ చేసి యవకాశోత్సాహముల్ కాలహిం
సకు గాల్చాపితి, వింకనైన గవితాసాంగత్యముం గోరుమా,"

పలితకేశము

పలితకేశము నన్నిట్లు పలుకరించి
మరణభయము ప్రదర్శించి మందలింప
నిట్టు లంటిని నవ్వుచు "నెంత పెద్ద
వేత్త వైతివె నీబూది పెన్నగలయ!

జనన మొందిన ప్రాణికి జావు నిజము,
చావు చావని భయపెట్టలేవు నన్ను,
జావకే యుండినన్ శిలాశాశ్వతముగ
దాతముతాత లెచ్చట దాగినారు?

మరణము భౌతికంబయిన మారుపు, దానికి జంత యేల? యు
ర్వర ధనధాన్యభోగవిసరంబుల బంధుల నాలుబిడ్డలం
దిరముగ వీడలేని మొదతీపులు వాంఛలు సందడింప ని
ర్భరమయితోచు మృత్యుపరిరంభము సత్యమెరుంగకుండుటన్.

ఐన ననురాగసూత్రాల నలవికొలది
లాగినను ద్రెస్సిపోవక సాగుచుండు,
కణ్వునంతటివానికి గరగె మనసు
అత్తవారింటికి గుమారి నంపునపుడు

బాతు జలమున నీదియు పక్షములకు
అంబుబిందువు లెప్పుడైన నంటుకొనవు,
కార్యమధ్యస్థుడయ్యు నిష్కామకర్ము
డంటి యంటక యాశల నతకరించు.

నేను మరణింప బోనోయి, మేను మడియు ,
అదియు మొదలంట నాశనమగుట లేదు ,
మొదటి యణుయోగమున మార్పులొందవె ,
నంతె , కాటిబూడిద సత్త్వ గరిక పొదలు.

హిమశిలను నీరు నావిరి యిమిడియుండు
పగిది స్థూలాంగమున సూక్ష్మభాగ మమరు ,
దృశ్యమూర్తి నశింప నదృశ్యమూర్తి
మిగిలియుండును, మనసుతో దగిలియుండు.

నాట్యరంగంబునం దెర నడుమ దింపి
మరల నెత్తెడునందాక తెరపెరుంద
జరుగు కార్యములన్ని ప్రేక్షకులకంట
బడనియటు మరణోత్తరాశ్వాస మలరు.

'మరణభయంబు నాకు క్షణమాత్రము లేదు, మదీయజీవనం
భరణభయంబె రెక్క'లరి పక్షైను ఉగ్రమయాము, దానిలో
బరమయధార్థ భాషము ప్రపంచితమయ్యె జగత్సమస్యలం
బురి విడదీయలేక కనుమాసిన నయ్యవి పీడిపోవునే ?

ఇష్ట ముండియొ లేకయో రేసియుంటినో
చెదరిపడినార మైహికజీవితమున ,
పరిసరంబుల కలవాటుపడకయున్న
నిల జనించినఫలము గ్రహింపగలమె ?

అన్నమో రామచంద్ర యనం బడలువాడు
పరసుఖంబుల జూప సంబరముపడునో ?
ప్రాణికోటుల కన్న మావశ్యకంబు ,
గాలిపిడికెళ్ల నెవ్వరి కడుపు నిండు ?

పుట్టిపెరిగితి, మొకకొంత పోయె వయసు ,
ఈప్రపంచానుభూతి యంతింతో కలిగె,
ఎన్నో మాతాతముత్తాత లెరుగనట్టి
యంత్ర తంత్రము లక్కరయయ్యె నేడు.

ఫోను రేడియో కారు విమానములును
దేశకాలదూరత్వ సంస్థితుల మార్చె,
మున్ను కూపస్థమండూకములుగ నున్న
యఖిలజాతుల భావైక్య మవతరించె.

రామరావణరణము, కౌరవుల పోరు
సర్వనాశకముగ నేడు జరుగుచున్న
రూసుజర్మనుసమర నిర్యాసనమున
గడలిలో నీటిబుడగలకరణి దోచు

ఇట్టి వెన్నెన్నొ యనుభూతు లిలనుగల్గ,
బాల్యమునుండి యలవాటుపడుచువచ్చె,
జచ్చి పరలోకమున గ్రొత్తజన్మమెత్త
చలవరచుకొంచు నచటిమర్యాద లిటులె.

పరము సత్యంబె యైనను బరముకొరకు
నిహసుఖంబుల బలియీయ నేల చెప్పుమ
పరము లేదని ఖయ్యాము పల్కెగాని
అట్టి యవకాశ మే నెన్న డవగణింప.

ఇహాపరంబులరెంట గ్రహింపగలుగు
నఖిలసుఖదుఃఖముల నేను అనుభవించి
పుట్టితిని మళ్లి మా మాతృభూమియైన
భారతా ఖండమండలభవ్యసీమ.

జాతి ముకుళితభావవిప్రయుక్తి
స్వార్థపరతంత్రమైయున్న సమయమందు
మరణభీతి దుర్వారమై మల్లడించు,
గర్వాఢ్యదాస్యంబు స్వాభావికముగ దోచు

ఉపనిషత్సారసందేశ ముజ్జ్వలాసి
కరినధారాతళత్తళల్ గలసి పారు
నమృతగీతస్రవంతి రూపందుకొన్న
ఆర్యభువి మృత్యుభీతి నింద్యంబుగాదె?

ఇప్పుడప్పుడె ముక్తి నే నిచ్ఛగింప,
ఎన్నికోటుల యేండ్లో యీపృథివి ప్రబలు
వేయిమార్లైన జన్మింప వీలుపడిన
బ్రతితడవ గోరుకొందు నీ పావనోర్వి

అన్నికోట్ల ప్రజలు బద్ధులై శ్రమింప
నేనుమాత్రము ముక్తి వాంఛింపనేమి?
అవయవంబులు కొన్ని దేహంబునందు
బ్రమద మొందునె మిగతవి బాధపడగ?''

అని పలుకగ విని వెంట్రుక
నను బరిహాసంబుచేసి నవ్వుచు ననియెం
''గనుకొంటి నీదుకోర్కెలు,
మనుజుడు స్వర్గంబుగోర మానునటోయీ?

యజ్ఞములు చేసి కర్మల నాచరించి
సురపతిని దృప్తిపరిచిన సోమయాజు
లెల్ల రంభాదిభోగినీపల్లవాధ
రా పరీరంభ కాంక్షులై రారె దివికి?

తరళకిసాలకల్పకలతాసుమజాలము రాల్చు పుష్పాడిం
బొరలుచు స్వర్ణదీజలజపుంజములం జెరలాడి శీతళీ
కర పరిసేచనంబుగొని కమ్మని తెమ్మెర వేగుప్రొద్దులన్
నెరసెడు నాకలోకరమణీరజనీశ్రమతాపహారియై.

దురమున గోపుతూపు వెనుదూయగ శాయగ లాగి శావి గ్ర
స్మర నరి నేయు బాహుబలమాన్యులుశూరులుయుద్ధభూముల౯
మరణము నొంది నిర్జరవిమానములక్ దివి జేరి జారిణీ
పురమున వాడవాడలను బొంచుదు రచ్చరపూవుబోండ్లకై

గాంగసైకతముల దెరగంటిచెలులు
కాముకులగూడి చరియింత్రు కమలషండ
మండితోత్తుంగవీచీప్రకాండపటలి
శిశిరశీకరమౌక్తికశ్రీలు చల్ల

అమరవనాంబుజాకరమ్మునందు దిగంబరలైన యప్సరో
రమణులు క్రీడసల్పుచు దరంగమాలం జెరలాడగన్ సమీ
పమున మెలంగు కాంతు లగపట్ట సరోరుహిణీకదంబ మ
ధ్యమున మొరంగి పుష్పనిచయంబుల గన్గొనరా రభిన్నత౯

పొలుపుగ బూలు పాలవలపుల్ చిలికించుచు రెమ్మరెమ్మలన్
బలకొన, నల్లిబిల్లిగొని వల్లిక లల్లులు వెట్టుటన్ రహః
స్థలు లయి, ప్రేయసీప్రణయదాస్యము గోరెడి వల్లభాళికిన్
నెలవులుగా సరోవరమునీట రహించు లతాంతరీపముల్

చెలువ మొండొండు వలరాచములికిగాఁగ
గాముకజిగీషతో రంభ కదలినపుడు
ఒక్క క్షణమైన బరికించియుందువేని
మరల భువి బుట్టు మాటలుమానుకొనవె.

హరిణి, మనోహరి, చంచల
హరిణస్ఫుటనేత్ర, నందనారామమునం
దిరుగుచు బూవులుగోయుచు
మురియుచు హరియించు దబిసిముచ్చులమనముల్.

పలుకుపలుకున దేనియ ల్లొలుకుచుండ
నవ్వునవ్వున మాధురి నివ్వటిల్ల
జూపుచూపున వలరాజు తూపులేయ
గులుకులాడి తిలోత్తమ వలపు జూపు

జరిపురాణీపైట జలతారుపావడ
కుచ్చెళ్లు గుబురులై గునిసియాడ,
చెండంటి పరుగెత్తు చిడిముడిపాటులోఁ
నొరపయ్యెద కాపుదారి సడల,

తలవెంట్రుకలు వీడి యెలదేటి తెరలట్లు
తరగలై గాలిలో దెరలుచుండ,
చిరుచెమ్మటలు ముత్తెసరులపోలికి చెక్కు
టద్దంబులకు వింత యంద మొసగ,

కాముకుల గుండెనే చెండుగా నొనర్చి
యాడుచున్నయా యూర్వశి యనుని మేష
భిన్నభిన్నాంగభంగుల బెన్నుచూపి
కొల్లగొను నెట్టిసంయమియుల్లమైన

శాపానుగ్రహాశక్తుని
కోపోద్దీపిత మనస్కు ఘోరసమాధి
వ్యాపృతు విశ్వామిత్రుని
లోపరచుకొనెఁ క్షణంబులో మేనకయున్

ఎర్రగుట్టిన గాలంబు నేసి చేప
లాగు రీతి ఘృతాచి విలాసవీచి
ఎర్రవా తెరతరితీపుపెరను జూపి
యనువుకాండ్ర యెడందల నపహరించు.

గోచి బిగియించి తపసులై కూరుచుండి
పవన పర్ణాంబు భక్షులై బ్రతుకు మునులె
యచ్చరల మోహవాగురలందు జిక్కి
కలుచనారక నిర్వృత్తి గాంచినారె?

నీవన నెంత, నాకరమణి యొక్కతె యోరచూపులం
జేవిఁతో గపోలముల జిట్టకముల్ పచరించి నొక్క మో
హావిలమై హృదంతరము, అంగము కాకరకాయచందమై
చేవ దొలంగి వే పయటచెంగును బట్టవె? ఠంగు చూపవే?

అమృతము పానముసేయుట
అమరులకున్ క్షుత్పిపాసలడగు సలెంబుం
గమనీయభోగ మొదవును,
కుమిలి జరామరణబాధ గుందరు వారున్.

ఆరు ఋతుదశ లేకమై యలరుచుండు,
శేలు కలవాళ్లు వెన్నెల పాలు చిలుకు,
దుఃఖ మన మందు కేనియు దొరక దచట,
అంతరము లేని ప్రణయసౌఖ్యంబు లొదవు''.

అని యేమేమో వర్ణిం
పను గుటకలు మ్రింగుచున్న పండిన నెరకం
గని యంటి "నీవు రూపిం
చిన యాజీవితము నాకు జీదరగొలిపెఁ.

ముక్తివాంఛింతుగాని యామొగము మొత్తు
అమరపురి జేతికర్రతోనైన నంట,
వలపువస్తులు, కడుపుకొందలము గన్న
చెనటి కవిగాడు దాని సృజించియుండు

ఆ కవికి వివేకింప లోకానుభవము
లేక యుంట యథార్థమా, లేకయున్న
ఏకతానంబునఁ మార్పులేవి లేని
యట్టి కొరగానిబ్రతుకున కాసపడునె?

దుఃఖముండక సౌఖ్యంబు దోచుటెట్లు?
కాంతి యెటు లూహ్య మాను చీకటులు లేక?
తారతమ్యము కనుగొన దరమె మనకు
దుదకు సరిపోల్చ రెండువస్తువులు లేక?

అగ్నిజ్వాలా. స్త్రీ. ఆరెచెట్టు. ఆరెపువ్వు; చన్నచర్లగడ్డ; అగ్నిజారవృక్షము; నీటిపిప్పలి. 61. 23; గజపిప్పలి. 40. పూ.

అగ్నిజిహ్వా } స్త్రీ.. చన్నచర్లగడ్డ. 40.
అగ్నిజిహ్వికా }

అగ్నిజ్యోతిష్కః. పు. తక్కాలిచెట్టు.

అగ్నిదమనః. పు. } దమనముులోని
అగ్నిదమనీ. స్త్రీ. }
భేదము. 78; దురాలభాభేదము; నెల్లిచెట్టు. 68.

అగ్నిదీపనః. పు. ఉలిమిడిచెట్టు. 40. పూ.

అగ్నిదీప్తా. స్త్రీ. పెద్దవెక్కుడుతీగె. 61. 2; 40. పూ.

అగ్నిధమనః. పు. వేపచెట్టు 68.

అగ్నినిర్యాసః. పు. అగ్నిజారవృక్షము. 61. 6.

అగ్నిపత్రీ. స్త్రీ. వం. ,,అగియా,, అని వాడెడిఓషధి. 68. అను. అగ్గివేండ్రము.

అగ్నిప్రస్తరః పు. నిప్పునుపుట్టించెడిపాషాణవిశేషము. అనగా చకుముకిరాయి.

అగ్నిపాలీ. న్. పు. చిత్రమూలము. 42. 2.

అగ్నిఫలా. స్త్రీ. పెద్దవెక్కుడుతీగె. 61. 3.

అగ్నిబీజం. న. బంగారము. 27; పు. నెల్లిచెట్టు. 68.

అగ్నిబీజకః. పు. పెద్దనెల్లి.

అగ్నిభః పు. బంగారము. 61. 13; స్త్రీ. జ్యోతిష్మతీతీగె. 68.

అగ్నిభాసా. స్త్రీ. జ్యోతిష్మతీతీగె.

అగ్నిభు. న. బంగారము; జలము. 61. 13.

అగ్నిమంథః పు. పెద్దనెల్లి; కూరనెల్లి. 67; 40. పూ. గు; 22. సూ. 4; ఏపిచెట్టు. 63. ఉ. 20.

అలరులపుప్పొడిం గ్రోలి యల్లన గమ్మని తావు లీనుచున్
మెలగెడు దాంగశీతపసమీరము వారి నిశాపరిశ్రమల్
తొలియ జరించు నంటి వికచాంబుజ తాపము దీర్పగాద్రవే
యు లయుకేరముల రెక్కల నా క్షీణముం గదలింప రావలెన్.

ఖరములై తోచు నిట్టి యుపద్రవముల
దెచ్చిపెట్టిన హిట్లరు దిట్టపోసి
పడుక తప్పించుకొనెడు నుపాయములను
అరయుమందురహో వేల్పుటలివ లిపుడు.

అమరపురీవిహారముల నచ్చటి తోటల నాటపాటలన్
రమణుల యందచందముల రమ్యములౌ జలజాకరంబులన్
విమల వియర్ఝరీ చలిత వీచుల, సైకతవీథులన్ మనో
జ్ఞముగ వచించినాడ, వవి కంటికి గ్రొత్తలె భూతలంబునన్?

పుడమిపయి సౌఖ్యములులేని పూర్వకాల
మందు సృజియింపబడియె సురాలయంబు
దాని నేటి ప్రపంచముతోన బోల్ప
బ్రాబడినరీతి గన్పట్టు బ్రభ దొలంగి.

నీవు నోరూరునట్లు వర్ణించినట్టె
వాసవపురీసుఖంబు మద్రాసుబీచి
యిసుకపరపుల బన్నుండ నెదదొరంగు
హాయికంటెను గమనీయమగునె చెప్పుము

కరము విశాలమై మెరుగు గారెడు తారుపథంబు క్రేవలం
దరువులు, పూలుపూచిన లతావలయంబులు, తోటమాలి క
త్తెర మెదలించునేర్పు మెయి దీర్చిన పూవులచెట్ల రూపముల్
పరగును దర్శనీయముగ బ్రక్క విహారము సేయువారికిన్.

కురులను దువ్వి యల్లికల క్రొవ్వెదచుట్ట రచించి, పూవులం
దురిమి, మొగంబునన్ వలచు ధూళులనద్ది, హిమం బలంది, చం
దురతిలకంబు దిద్దికొని, తొంగలి రెప్పల యోర గాటుకం
జరిమి, కరాచిచీరలపసం దొలయం జరియింత్రుకోమలుల్.

హారువుగ బాహుమూలముల కవ్వల నంతమునొందు 'బ్లౌజు' త
త్పరిసర మోహనప్రకృతి దాపక చూప, నిగారి పైటచెం
గఱవిరి చన్నుచట్ట సగమందున నెక్కొని పిన్ను బాధతో
దెరలకయుండ బూనినడ తీరున వత్తురు కొంద రంగనల్

చెట్టు. 40.
అగూఢః పు. తెల్లఅముదపు చెట్టు. 67.
అగూఢగంధం. న్న. ఇంగువ. 61. 6; నీరుల్లి; వెల్లుల్లి. 68.
అఘాటః పు. ఉత్తరేణి. 61.
అచలః పు. తురుష్కము.
అచింతజః } పు. పాదరసము.
అచింత్యజః 61. 13. }
అచిరపల్లవః పు. ఏడాకులరటి. 33.
అచ్ఛః పు. పట్టరకమనెడి రెల్లుగడ్డి. 45. స్ఫటికమణి 32; 45.
అచ్ఛిన్నపత్రః పు. భరణికచెట్టు; ఆకులుతో గూడియున్నవృక్ష సామాన్యము.
అచ్ఛుకః పు. అచ్ఛుకమనెడి రంజన పుష్ప వృక్షము. వం. లో దీనిని „ఆచ్ గ్రూ లేర్ గాఛ్" అనియందురు; నెమ్మిచెట్టు. 33.
అచ్యుతావాసః పు. రావిచెట్టు. 61. 11. మేడిచెట్టు. 68.
అజః పు. స్వర్ణమాక్షికము. 93; కర్కాటకశృంగి. 22. చి. 1; సీ. మహౌషధివిశేషము. 86. చి. 30.
అజకర్ణః } పు. వేగిశచెట్టు. 47. తెల్లపపిచెట్టు 49; ఏపిచెట్టు. 61. 9; పెద్దఏపిచెట్టు. 86. సూ. 38; నల్లమద్ది.
అజకర్ణకః }
అజకేశీ. సీ. నీలిచెట్టు. 67.
అజగంధా. } సీ. వామింటిచెట్టు; అడవితులసి. 61. 4; అజామోదము. 21; 22. సూ. 4; 63. చి. 15. ఉ. 22.
అజగంధికా. }
అజగంధినీ. సీ. ఒద్దితీగె. 47
అజగరీ. సీ. ఓషధివిశేషము. 56

అల రెలప్రాయపుంగొమెరె లొప్పుల పొంతల బీచి కాపిహో
టలి నుపవిష్టులై తినుబెండంగు తెరం గరకంట జూచి క
ప్పుల నెలకొన్న కాపి యల పూవులవిల్తుని మావిగుత్తులన్
జలజల నుట్టు తేనియల జాలని క్రోలుదు రచ్చటన్ యువల్.

మినమినలాడు వర్ణముల మీనము లా జలజంతుశాల గూ
ర్చిన పెనుగాజుకొప్పెరల జెన్నొలయం జరియింప, దమ్ముగాం
చ నచటి కేగినట్టి యెలనాగల చీరల వర్ణసంపదల్
తనువుల బింబితం బయి ప్రతారణచేసె ననంగ సొంపిలున్.

కాలేజివిడుదల గాంచుటే తడవుగా
    నలవోక నరుగు విద్యార్థితుటుము
పగలెల్ల లేఖినీ బాంధవ్యమున బుచ్చి
    యూరడవచ్చు నుద్యోగిజనము,
ఆలుబిడ్డలకు దోడయి రేడియో విన
    నల్లన నేగు గృహస్థుగణము,
పట్నంబు వచ్చిన పనునెల్ల ముగిసిన
    హాయిగా దిరుగు పరాయిజనము,

అజశృంగికా. } స్త్రీ. ఒద్ది యిది తిక్తశాకగణములోనిది. 61. 9; కర్కాటకశృంగి. యిది పుత్రజీవిచెట్టువంటి వృక్షము 86. సూ. 38; 40. 63. చి. 8. ,,అజశృంగీ జటాకల్కేన,, 40. పూ. అనె; దుష్టపుత్రీగ; అగ్నిమేడిభేదము.
అజశృంగీ. }

అజశ్రీః. స్త్రీ. పటిక. 44.

అజసస్యః. పు. వెలగచెట్టు.

అజహా. స్త్రీ పెద్దదూలగొండ. 3.

అజక్షీరనాశః. పు. బరివెంకచెట్టు. 61. 9.

అజాండీ. } స్త్రీ. వృద్ధదారు. 61. 3. పంజిక, జీర్ణదారు.
అజాంత్రీ. }

అజాగరః పు. గుంటగలగర. 75

అజాజిక్షః. ప్న. పచ్చనిజీలకర్ర 61. 6.

అజాజీ (జిః) స్త్రీ. జీలకర్ర; పెద్దజీలకర్ర. 61.6; 21. బ్రహ్మమేడి. తెల్ల జీలకర్ర. 40. పూ. హా; 59; నల్లజీలకర్ర. 85. దివారాత్రిజ్వరమందు-బృందుడు ,,అజాజీ గుడసంయుక్తా విషమజ్వరనాశినీ,,

అజాదనీ. స్త్రీ. చిన్నదూలగొండ 61. 4.

అజాప్రియా. స్త్రీ. రేగుచెట్టు. 40. ఫ.

అజాభక్ష్యా. స్త్రీ. చిన్నదూలగొండ.

అజామియా. స్త్రీ. రేగుపండు.

అజాశృంగీ. స్త్రీ. ఒద్ది.

అజాహ్వా. స్త్రీ. పెద్దదూలగొండ. 5.

అజాక్షీ. స్త్రీ. బ్రహ్మమేడి. 61.11.

అజాక్షీరవినాశీ. [illegible]. పు. తపసిచెట్టు.

అజీర్ణజరణః. పు. కచోరము.

అజీర్ణహరః. పు. పుదీనాకూర.

చంద్రబింబమునుండి యా జలధితటము
వరకు వజ్రాలరిస్తాసు పరచి రనగ
భంగముల బండువెన్నెల ప్రతిఫలింప
కడలి కొక క్రొత్తచందంబు గడంగొనుచు

తారకల తోరణంబులు గాఢపర్చి
దారి కిరువంకలం గట్టిరరో యనగ,
జారువిద్యుచ్ఛిఖికాంత్తి సరంగ
కృత్రిమసుధాంశుకాంతి రహింపజేయు

ధరపయి నూత్న నాగరకతావిభవంబు యంత్రసృష్టి యు
బ్బురముగ వృద్ధిచెంద, నేటిపుట్టెరో యట్టులె స్వర్గమండె, స
త్వరముగ దానిలో నభినవంబగు మార్పులు సేయకున్న నా
కరమ ధరామనోహారతకంటె గృశించు గ్రమక్రమంబుగన్."

"ఇన్ని దంశాలు గొట్టితి వింతసేపు
జర మృతిని బాపు నమృతరసంపుటూట
కల్పతరువు చింతామణి గలదె మీకు?"
అనుచు వెంట్రుక ప్రశ్నింప, నంటి నేను.

“అప్పుడొక్క విశ్వామిత్రు డవనియందు
సృష్టికిం బ్రతిసృష్టి రచించెనంట,
నేడు జరుగు గృత్రిమసృష్టి నేర్పుమెయిని
సకలదేశ రసాయనశాలలందు.

శాస్త్రవిజ్ఞాన మద్భుతసరణి బెరుగ
మానవు డొనర్పలేని దేదేని గలదె?
మచ్చుక్రోవుల జీవాణుమార్గ మరసి
చేతనము గొన్ని యేండ్ల సృజింపగలరు.

స్వర్గము నధఃకరించి మీచోటినేల
జక్కలంటగ బైకెత్తి జోద్యమయ్యె,
నాక మొల్లవయేని యానరకమొకటె
మిగిలియుండు, నదే నీకు దగినతావు

జ్ఞప్తిచేసితి వన్నట్టి సమయమునకు,
వాంఛ గలదోసి నాకును స్వర్గమందు
నిష్క్రియాజీవితముకంటె నిరయమందు
సత్యమార్గ ప్రచార సంసక్తి మేలు.

ఇచటి పల్లేరుగాయలు, నిచటినూనె
యిచటి మొసళులు పాములు వృశ్చికములు
ఎప్పు డెట్టుల నచ్చోటి కేగె నన్న
విషయపరిశీలనము చేయ వేడ్కగలదు.

అదియే కాదు, మహాకఠోరతరశిక్షాభీలదాష్ట్యంబునం
జుదుమై కష్టములొందు నానరకవాసుల్ స్వప్నబంధంబులం
జిదుమన్ లేక నిరాశులై యమభటోత్సేకంబు సైరించి మూ
పదలం బొందెడువార లాత్మబలవిస్ఫారంబు నిద్రించుటన్.

మధ్యయుగ నిరంకుశచోర మండలేశ
వికృతశిక్షాస్మృతి ప్రతిబింబ మైన
నరకరాజ్యంబు, ప్రజలు విజ్ఞానకాంతి
బడయువరకు బునాదులు సడలకుండు

ఆత్మకృత మోహనంబున నంధు లగుచు
దరళపౌరాణికాశయతంతుజాల
జాలమున జిక్కి వెలువడు వీలులేక
పసిడికాయను బురుగట్లు పట్టువడిరి

నరకమున కేగి యచటి పాపుల కొక్క
చిరరహస్యంబు జెప్పెన, జి ఖిగుణ్య దల
నిప్పు పడి నాలుకలు చాపి నెగయునట్లు
ఒక్క క్షణమున విప్లవం బుద్భవించు

కాలుడను భీకరాకృతి కల్పితంబు,
భావనాత్మక, మదిగాలి ప్రతిమసుమ్ము,
పిట్టల నదల్ప జేలలో బెట్టినట్టి
గడ్డిబొమ్మకు మనుజులు కలగనేల ?

కాలమనుమాట కొకరూపు కట్టిపెట్టె
వైదికకవీశు, డది యెంతో వండఘురెయ్యో,
మరి పురాణయుగంబున మల్లడించి
సర్వభీకరు డయ్యె బ్రసన్న ముఖుడు ”

అని విని వెంట్రుకి యిట్లనె
“విన నయ్యెను వెర్రిమొర్రి వేదాంతంబుల్
మనుజులకు నిటు వచించిన
మనమున విప్లవము రాక మానునె చెపుమా.

స్వర్గనరకంబు లొక్కట బాడుపడిన
దానధర్మము సేయు నుత్సాహ ముడుగు ,
ప్రజలలో బాపభీతి యభావమైన
న్యాయసత్యంబులకు నాశ్రయంబు తొలగు.

అదిగొ బూచి నిద్రింపరో యన్న యనుచు
జనని చిచ్చిగొట్టిన బిడ్డ కను మొగుడ్చు ,
ఉగ దెలిసి పెద్ద పెరుగ వా డుదరిపడునె ?
చంటిపాపల వెరవులు శాశ్వతములె ?

ప్రజల భయపెట్టి కపటతంత్రములచేత
బసుల దోలెడుపగిది నిర్బంధధర్మ
దాస్యమున ద్రోయుకంటె సత్యంబు తెలిపి
స్వేచ్ఛతో ధర్మమొనరింపజేయ మేలు ''

నాపలుకులు విని వెంట్రుక
రాపాడ కనిష్టమైన రాజీపడిరొకా ,
''ఈ పెడదారుల నోరులకు
నీ పుణ్యము, తెలుపబోకు నిష్ఠుర మొదవుకా.''

అని వచించెడునంతలో సతివ వచ్చి
"అరరె! యిదియేమి యింకను బురుసుబెట్టి
గడ్డమును రుద్దుచున్నారు గంటలైన,
దెల్లగాగిన వేన్నీళ్లు చల్లపడియె

గొరుగుకొనవలయు విషయము
మరచితి, రన్నట్లై మీకు మతిభ్రమియించుఁ,
విరమించి పగటికలలను
గొరుగుకొనుండయ్యమీకు గోటినమస్సుల్"

బరబర జంకక గొంకక
పరివాపనముం బొనర్చి పదపద మంటిం,
జిరునవ్వు నవ్వి యింతటి
త్వరయా యని యెత్తిపొడిచె దరుణియు నన్నుఁ.

కవి-రవి

కనులటు లెత్తి నే గిటికికమ్ముల సందుల జూడ, దూర్పుకొం
డను నవమోహనాంబుద పటంబులపై లిఖియించికొన్న నూ
తన జలవర్ణ చిత్రముల దర్శనశాల నమర్చి, చూడరం
డనుచు రసజ్ఞులం బిలుచు నద్భుపు రమ్యపికార్భటీ మిషన్.

కరుణాపాత్రుఁడ వీవు భాస్కరుఁడ, యొక్కండుం ద్వదీయార్ద్రిక
ట్వర వర్ణాంకిత చిత్రశిల్పముల సొంపుల్ నిల్పి వీక్షింప, డం
బరమార్గంబున గ్రుంకు మెట్టపయికిన్ మార్పించు నీశాల, న
గ్గిరి నేయత్నుఁడో యేవరూథినియొ కాంక్షించుం గళాస్రష్టలన్

అనుదినముం బ్రదోషసమయంబున బ్రొద్దున వేయిచేతులం
బనిగొని వర్ణవర్తికలు వ్యారముగా క్షణభిన్నరూప క
ల్పనల నలౌకికాకృతుల బంకిఁ బమిశ్ర, యనూచితంబుగం
బొనరిచి నీ యపూర్వకళపోడిమి జుల్కన సేయ పాడియే?

అడుగకమున్న లభ్యమగునద్ది యమూల్యమె యయ్యు దానినిం
బొడగనినన్ నిరాదరము పుట్టక తప్పమి, చిత్రశాల పె
న్జడిగొనునాళ్ల మూయమి, గనంబడు నక్కర, లేనినాడు, ని
ష్టడియగు బ్రేమయున్ విరహమధ్యమవే ని స్వభావసిద్ధమై.

అని వచియింప నేను, రుచిరారుణమూర్తి పసిండి క్రాగుమూ
సను బురికింప కోకిల లగ్న స్వనసముతోడ బల్కెనో
మనుజుడ, స్వార్థలిప్తుల మానస మెప్పుడు శోభకాంతితో
వెనగొను, త్యాగజీవనము విస్తృతియయ్యె ధరాతలంబునన్

మనుజున కెంత గర్వ! మొక మర్త్యుడ వీవు, అనంతసృష్టి నీ
మనుగడ నీవు నెంత? అణుమాత్రము బోల, నమేయ తారకా
గణభరితాంబరంబున కఖండ జగత్తున కేను చక్రవ
ర్తిని, గ్రహముల్ నిరంతర పరిభ్రమణంబున నన్ను గొల్చెడున్.

నేను లేకున్న భువన మంధీకృతంబు,
చేతన ప్రపంచమునకు జేటుమూడు
చంద్రుడాది గ్రహంబులు సరణిదప్పు,
ఇరుసువిరిగిన బండినా నొరగు జగతి

ఈయనంతసృష్టికి మోద మెసగజేయ
వ్రాయుచున్నాడ నాలేఖ్యపటము లెపుడు
కౌతుకముగూర్చు నిష్ఠాయుక్త కర్త నాద,
అట్టి నాకు నీ కనికర మవసరంబె?

చీకటిరేయి గొండపయి జేరి యొకండ వగణ్యతారకా
నీకము వ్రేలు శాంతమగు నింగిని జూడుము, నిన్ను జూచుకొ
మ్మోకవి, నీయణుత్వ మటు నూహకు దట్టు , ననంతరంబు గ
ర్వాకులచిత్తవృత్తి కిసుమంతయు గారణ ముండ దెన్నడున్.

నీటిపురువులు చేపలు నిఖిలజలచ
రంబులును జెట్టుచేమలు ప్రబలఖేచ
రములు మృగములు సృష్టియై ప్రాతవడిన
పిదప మనుజుండు పొడసూపె బృథ్వియందు

జలజహితుండు ఈగతి బ్రసంగవశంబున బల్క గోపసం
జ్వలనము రేగి మానవయశంబె తృణీకృతమైనయట్లు లో
దలచి యిటంటి నీకు నిది ధర్మమె మా నరజాతియున్నతిన్
మలినపడంగ దూరెదవు, మానవు డాద్యుడు గాడె జీవులన్?

తిరుపతికొండ నెక్కి పురిదిక్కున జూచిన గ్రింది గుళ్లు గో
పురములు బొమ్మరిండ్లటు లపూర్వనవాకృతి దోచు, మింటిపై
నిరతము సంచరించుటను నీ కగపట్టు హిమాలయం బిలం
బరిచిన మల్లుదప్పటముభంగి, మనుష్యుల మాట చెప్పనా!

సత్యమా, గ్రహనక్షత్రచక్రమునకు
అక్షదండంబ వోలె యోయరుణకిరణ,
అయినసుం గాలిచెడంత యగ్నిగోళ
మటుల గన్పింతు వీవు మాయుష్కులకును.

కేతుగ్రస్తుడ వౌదువు
పాతరలాడెదవు మింట బరతంత్రుడవై ,
సీతున రజకుం జిక్కెదు ,
యాతాయాతశ్రమార్తి నడలెద వెపుడున్.

గురిగింజసామెతయ్యెను
నరసృష్టినిగూర్చి నీవు నాకు వచింపన్ ,
సరి! శిల్పి వగుటకంటెను
చరితాధ్యాపకుడ వౌట చక్కగ నుండున్.

మనసున కజీర్తి హెచ్చిన దినమునందు
వెర్రికలల చిత్రంబుల వేయు వార !
నీకును రవీంద్రసత్కవి నేర్పినాడో ?
లేక నేర్చెనో నీ చిత్రలేఖనంబు ?

నా పలుకులు విని సూర్యుడు
కోపము రానీక లోన గొందలపడకే,
పాపము! కుర్రగున్నాడు
తాపమునకు దగడటన్న తలపు దొలంకన్

ముసిముసినవ్వు దొంగిలెడు మోమున, గన్నుల నెల్లిదంబు నం
గసిమసగంగ నాపయి నొకానొక హేయపు జూపువైచి, మా
నిసుల సమస్తసత్త్వమును నీవలనం గనుగొంటి నోయి, వె
క్కసమును బ్రీతి మెప్పున డికారము నిందయు మూరు, గాలికన్

క్షణమునకుమున్ను నా శిల్పకౌశలంబు
పొగడి మెచ్చితి వింతలో దెగడు టేల?
మూఢభక్తులు సత్యంబు ముట్టలేరు
మనసు ఊసరవిల్లి మీ మానవులకు

నన్ను వేపించదలచెనో, కన్నుగట్టి
వేడ్క చూడంగ వలచెనో వెర్రితరణి
కొరవికట్టెను ఎదపోళ్ల గులికినట్లు
హత్యసేయంగ బోయినయట్లు పలికె.

కట్టకడసృష్టి నరుఁ డన్న గనలనేల?
యింక నొక సత్యమూర్తిని ఎరుగుమోయి,
వేనవేలేండ్ల క్రిందట విపినచరము
లైన కోతుల సంతతి యగు నీ జనము

శీతవాతోష్ణములు మార్పుచెందు కతన
ప్రకృతి సర్వంబు కాలానుబద్ధమగును
మనము కనలేనియటుల రూపు మారుచుండు,
అట్టి పరిణామఫలమె నీయట్టి నరుఁడు.

తలుపుగుబ్బకు మోచేయి తట్టుకొనఁగ
గనులు పచ్చగ్గ బాయెడి కరణి నొప్ప
పిడుగడిచినట్టు లీ మాట వినినయంత
గొంతసేపు నిశ్చేష్టత గూరుచుంటి

మతి యొకయింత తెప్పిరిలి మాంద్యము వాయ, నెడంద యగ్నిప
ర్వతశిఖరంబునా బొగలువారుచు మంటల గ్రక్క, సూర్యుడున్
వెత యిసుమంతలేక నను వింతగ జూచి హసింప, బెట్టురోల్
స్రుతిశిఖిపైన జారినటు రోషము తాపము మల్లడింపగన్.

ఇను డనియును ఘనుడనియును
దినమణి యని సర్వసాక్షి దేవుండని నా
మనమున దలపక మానవ
ఘనతన్ నిలబెట్ట బలుకగిడగితి నిటులన్

గౌరవ మిచ్చి పుచ్చుకొనగావలెగాని యదెంత మీకు మా
వారు ఋణస్థులైన నొకవాటి ప్రియంబును జూప కిట్టి న్య
క్కారము లాడి మాయశము గార్కొనజేయుదె? తిన్నయింటి కం
గారముగొల్పు నీచుడవు, గాముల రేడెటు లైతొ వింతయా

నీకుశలంబు పెంపొందవ నిత్యము సంజ ద్రివర్ణపూరుషుల్
ప్రాకటభక్తి మ్రొక్కెదరు, భవ్యుడ వంచును విష్ణువంచు స
త్యాకృతి వంచు వేదఋషు లంచితరీతి నుతించు చెల్ల ని
న్నాకమలాప్త! దాని కివి యౌనె కృతజ్ఞతచూపు మార్గముల్?

బురదంబడ్డ చిరత్నరత్నమునకుం బోబోదు మూల్యంబు, ని
ష్ఠురణావృత్తి సమస్తమానవమహాసంఘంబు దూషించినం
దరుగంబోదు తదీయగౌరవము, నీదౌష్ట్యంబు లోకంబునన్
స్థిరమౌకంచె మరేమి లాభములు సిద్ధించున్ మృషావాఙ్నిధీ?

నిన్నును నన్నును లోకము
లన్నియు సృజియించినట్టి యంబుజనాభుం
డిన్నరరూపము నొందిన
సన్నదె నీ కెరుకపడని సంగతి దోచున్

ధర్మ మడుగంటి దుర్నీతి దౌష్ట్య మొకట
గలసి లోకంబు పాపపంకిలము గాగ
ధర్మసంస్థాపనార్థంబు దైవశక్తి
మానవాకృతి గొను మాట వినవె?

తన రూపమునకు బ్రతికృతి
యన మనుజుని సృష్టిచేసె నాదిమ దేవుం
డని యెంతు, బ్రాణికోటుల
మనుజుడు మేదోవిశేషమాన్యుడు గాడె?

బుద్ధుడును క్రీస్తు మహమదు మొదలుగాగ
నెంద రాచార్యులో జన్మమంది రిలను
అట్టి మహనీయు లందరు నధమమైన
కోతిసంతతి యని చెప్ప గొంకు లేదె?

మునుపటినుండి మానవసమూహము గాంచిన యున్నతస్థితుల్
పొనరిచినట్టి కార్యము లపూర్వమనోబలసిద్ధులుం, జిరం
తనమగు దేశనాగరికతల్ బహుశాస్త్రసమార్జనంబు జె
ప్పిన బదియేండ్లు పట్టు, బ్రుధివిం గల దంతయు జెప్ప సాధ్యమే?

వీనికి మూలకారకలు విశ్రుతబుద్ధివివేకపూర్ణవి
ద్యానిలయుల్ సమర్థులు సుదారగుణాఢ్యులు పూజ్యులైన మా
మానవులేగదా, తెలివిమాలి వచించితి వింతసేపు నో
భానుడ, చాలుచాలు, నిక బల్కకు మేల వృథాప్రయాసముల్?

అన విని భాస్కరుండు మదియందు గలంగక నిండుకుండనా
దొనకక మెత్తిపోటులకు దుందుడు కొందక కన్నబిడ్డ వా
కొను పలుకుల్ సహించు జనకుండటు మన్ననచేసి పల్కె నో
మనుజకుమార, సంక్షుభితమానస మారయ లేదు సత్యమున్.

అన, సూర్యుని శాంతంబున
కును నా మిడిమిట్టి పాటుకును లోసిగ్గుం
గొని వెరగుచెంది శాంతిలి
వినయము యత్నమున గాంచి వింటిని దుదకున్.

తాతకు దగ్గులు నేర్పెదు
రీతిగ భూలోకపరిణ ప్రేలివదరె!
మీ తాత తాతంగ్రంలక
జ్ఞాతము లౌ విషయముల ప్రసక్తి మెసగ్తుక్

ధరణి ముప్పదివేల వత్సరంములపుడు
వదలె మనుజుఁ డటవిక వాసము మొదల,
నాటినుండియు నేటికి నాగరికత
లెన్ని, రాజ్యంబు లెన్ని మోసెత్తి సమసె!

అదియు యొక గొప్పగా, జెప్పనేల నీవు
బిందు వంతేను విశ్వజీవితపయోధి,!
వృత్తమును నాదుపుట్టుపూర్వోత్తరముల
వయసు విన్న నీ వాశ్చర్యపడుదు వేమొ.

కూపస్థంబగు మండుకంబునకు దిక్కూలంకషాంభోధి వే
లాపర్యంత జలావకాశమును దెల్పన్ దుర్లభంబౌను, న
ట్లాపద్మప్రభవాండసంచరణనిత్యానిత్యయాదృచ్ఛిక
వ్యాపారంబు లెఱుంగనీకు దరమే పల్మారు బోధించినన్?

అరయన్ నీకు స్వదేశ, మంత బరదేశానిక, మాపైని సా
గరవేలావలయీకృతోర్వని గనంగావచ్చు, నాదృష్టి దు
స్తరవేధోండకటాహమంతటను సంసర్పించు, నట్లాట ని
ద్దరకున్ దృష్టుల జీవితంబుల విభేదంబుల్ నిరంతంబులౌ.

నావయ సెంతో తెలియునె?
నా విని, తల యడ్డమూప, నవ్వెను రవియున్,
మీవయసు దెల్పి యవ్వల
జీవితముంగూడ నాకు జెప్పుడ యనినన్.

చెప్ప దేలికయయ్యు నీచిత్రగాథ
విన్నవారలు నమ్ముట యన్న వింత,
కాని, సర్వంబు జరిగిన కథయె దప్ప
అవగింజంత యత్యుక్తయైన లేదు

ఎపుడు పుట్టితినోగాని యెరుగజాల
మూడువందలకోటుల యేడులపుడు
ఊగదెలిసె నన్న జ్ఞాపక మున్న, దింక
బ్రతుకవచ్చు ద్రిశతకోటివత్సరములు.

మున్ను నీ వంత పొగడిన భూతధాత్రి
పుట్టెనాకన్నులెదుటనే పూర్వమందు ,
ఎవ తెయో యను సందేహ మేల నీకు ?
కండలో గండ నా నయగారిపుత్రి.

సుడిగాలి యొక్క పెట్టున
వడినన్నొక యన్యలోకవాసుల నడుమం
బడ రువ్వినట్టులయి నా
యొడలెల్లను గంపమొంది యూర్చుచునుంటిన్.

తెరగన్నులు తెరనోరును
విరవిర తడియారు నాల్క వెరగుమనంబై,
వెరపుగొని పూర్వధైర్యము
తరుగన్ వినయంబులోన దండడిగొనగన్.

జలజాతాప్తుని భక్తినమ్రమగు వీక్షామాల సేవించి యం
జలిబద్ధుండనుగా వచించితిని ఓస్వామీ, జగత్సాక్షీ, చం
చలచిత్తంబున బ్రేలుచుండిన ననున్ సంభ్రాంతు మన్నించి నా
కలుషంబున్ హరియింపుమంచు గరుణంగాంక్షించి ప్రార్థించితిన్.

అజ్ఞానతిమిరనష్ట
ప్రజ్ఞుడనై యల దివాంధభావంబున మీ
విజ్ఞానరోచిరుదయ మ
వజ్ఞత నరికట్టి హాస్యపాత్రుడ నైతిన్.

అని నే నీవిధి విన్నవింప గరుణాహాసంబు నెమ్మోమునం
దొనరన్, నీవెపుడైన నామతము పొందుం బాడియుంగందు వం
చనుకొందుం, దడవేల, నాచరిత నెయ్యంబార వర్ణించెదన్
వినవోయీ, యని చెప్పసాగె హృదయావిర్భూతచిత్రంబుగన్.

జనకజనయిత్రి భావముల్ సమత గల్గసి
యర్ధనారీశ్వరంబైన యాదిశక్తి
ప్రకృతి పురుషసమ్మేళన భవ్యమూర్తి
విశ్వజనని వర్ధిల్లు మర్త్యేశ్యకాంతి.

ఆమహామాత యగ్నిగోళాండములను
పెట్టె, నం దొక్కటొకటియు బ్రిదిలి భాను
బింబములు పుట్టి యాకాశవీధి కెగసె
అనుజు లందరలో నేన యల్పతనుడ.

అన్నల నొక్కఁడొక్కఁడు మహాద్భుతశక్తి సమున్నతాత్ముఁడై
మిన్నున సర్వసంపదల మీఱుచు రాజ్యములేల, నీవు ఈ
తెన్నున బొల్లుగింజవయి దేనికి నెక్కకయుండ గాంచి నా
కన్నులు కాయగాచి గొడుకాయని తల్లి సడించు మాటికిన్

అది యటులుండ, నాయొడలియందు వికారపు నల్లమచ్చలుం
బొడలిన జూచి "యమ్మకడుపుం జెడపుట్టినవాడవంచు" న
న్నదవదపెట్టి కాలొడిసి యంతనె గిర్రని త్రిప్పిత్రిప్పియుం
జదలున బెకిబో విసరె జండసమీరము రేగి చుట్టగన్.

ఆదుర్వారమహోగ్రదిక్క్షయవాతాలోల కాదంబినీ
ప్రాదుర్భూతంతమఃపరంపర దిశాభాగంబులంగప్పె, న
ల్లాదండంబులు బాణవేగమున రాలంజొచ్చె, నక్షత్ర ధూ
ళీ దిగ్భ్రాంతి చెలంగె, నింగి రొదగొల్పెం గ్రిందుమీదైనటుల్.

మననాతీత మనోజవంబున నభోమార్గంబునం బోవుచో
మును నం దాకిన తారకల్ పగిలి దుమ్ముం ధూళిగా రేగి నా
వెనువెంటం బరతెంచ, జూడవడియెన్ విన్వీధి స్వర్గంగ మ
త్తనుసంతాపము వాప శీతజలపాతంబై సమీపించెనాన్.

అప్పటి నామనోనుభవ మద్భుత మేమని చెప్పవచ్చు నే
నుప్పర మేగునప్పుడు నుడూత్కర మొయ్యన గ్రిందజారున
ట్లొప్పెను, బోవబోవ బయి నోరల గ్రింద నమేయగోళముల్
గప్పిన యంతరాళము వికస్వరమై కనువిందొనర్చెడుఁ.

వారణము వారిమగ్న కుంభస్థలంబు
నెత్త, వలయంబు క్రమవృద్ధి నొత్తినటుల
బైకి జనుచుండ, మిన్నులు వడ్డచోటి
పరిధి, వామనరూపంబుపగిది నెదిగె

పుష్పలావర్తకంబులు పొదలినట్లు ,
తారకాధూళి మొత్తమై తనర, నందు
సుడితుపానులు లోలోన సుడిసి రేగి
ప్రథిత నటరాజ తాండవ భ్రాంతి గొలుపు.

తేలెడు తెట్టెలై పగడదీవు లనఁ మెలమెల్ల దారకా
జాలము లేడకో చనెడు జాడ గినంబడు, దోకచుక్కలు
ద్వేలరయంబునఁ గగనవీథి గ్రమించి నటన్మయూరపిం
ఛాలయ పుచ్ఛవిభ్రమము లన్నిదెసల్ ప్రసరింపజేసెడిఁ

తెలుపు పసుపును నెరవు లేమొలక నీలి
రంగులం బొల్చు తారలు నింగి వ్రేల,
మాపు, బహువర్ణ విద్యుత్ప్రదీపికలను
అందగిలు పెండ్లిపందిరి యనగ దోచు.

ప్రళయవాత నిరంతరావర్తమందు
దోకచుక్క దగుల్గొని తొలగలేక
తిరిగె నన దారకారాశి దిరుగుచుండె
నుల్లలం గురిపించుచు నుప్పరమున.

పంక నిర్మగ్నమయి లేవ-వలనుపడక
ధూమ్ర బృహదశ్వ మొక్కటి దోచె మింట,
దాని దప్పింప క్షణమైన దడవులేక
యతుల జవమున బైపైకి నరుగుచుంటి.

నిలువక కొంతకాల మటు నే బయి కేగుచు నుంటిగాని యు
జ్జ్వలదుదుఖండమండలనిబంధమునం బడి చిక్కుకొంటి, ఆ
స్థలము పరిక్రమింప బలదర్పము చాలమి గొంతకాల మా
కులపడి దారిచేయుటకు గుమ్మరిసారెగతిన్ భ్రమించితిన్.

పరిసరధూళి మేఘములు పాయలుగా బరికీర్ణమౌచు లో
బిఱవిడి మత్తనుభ్రమణ వృత్తమునం బడి భీషణాగ్నికిం
గరగి మదీయదేహమును గ్రచ్చుకొనంగ, దదాది రాశి దు
ర్భరమయి యన్నలట్లు బలవంతుడనై యభివృద్ధి నొందితిన్.

ఇట్టు లుండగ నాకన్న నెన్ని రెట్లో
ఘనతరం బగు తార నాకడకు రాగ
మించు భయమున మేను కుంచించి యొదిగి
గతుకులో బడ్డ బండినా గదలిపోతి.

బొదబొదగా లొదలొదగా
కదలెడు నాదేహమందు గణితలు పుట్టెన్,
ముదిరి యవి పెద్దవాయెను,
కుదుటును మెయి తూకువాసి గునుకుచు నుంటిన్

భ్రమణ విస్తారవేగ దుర్వ్యాగహతికి
గణిత లెల్ల వృంతచ్యుతి గాంచి చెదరి
బహుళదూరంబునం బడి భ్రమయుచుండె,
అక్షమును జక్రమటు నన్ను నాశ్రయించి.

అందునొక్కటి మీపృథ్వి యా గుమార ,
కాని, దానికి నొక పెద్ద కణిత పుట్టె ,
అదియు గాలక్రమంబున ముదిరి, వీడి,
సోమబింబంబునా భువిచుట్టు దిరుగు

ఇవి యెల్లన్ వచియింప గొన్ని నిమిషాలే యైన, నెన్నెన్నొకో
ట్లవు వర్షంబులు చెల్లెదద్విషయముల్ సాతంబుగా సృష్టికాన్,
కవి, నీభావవిహారఖేలనము విఖ్యాతంబుగా సాగ గ్రో
త్తవివిశ్వాద్భుత దృశ్యమార్గములు మోదస్ఫూర్తిసూచించితిన్.

మాటాడ దలచియును నా
నోటను దడి లేక యగ్డనుడివిన నేమో
లోటగు ననుకొని వెరగుం
పాటున రవిజీవితంబు బాయక వింటిన్.

విని యిటు లంటి నోప్రభువ, విస్మయచిత్తుడ నైతి మీచరి
త్రను విని, విశ్వదర్శనము తన్మయతం గలిగించి నామనం
బున నవవిజ్ఞతాంకురము మోసిడజేసెను, మూఢభక్తివ
ర్తిని త్రుటిమాత్ర సత్యపరిధిన్ నిలబెట్టితి వయ్య భాస్కరా.

ఐనను సంశయములు నా
మానసమున నంకురించె, మనవి యొనర్తుఁ,
భానుం డొకఁడే యని యా
మానితుఁడుఁ మీరె యని భ్రమం గొనియుంటిఁ.

మీమాటలు విన్నంతట
వ్యామోహము కొంత దొలఁగె, నైననుగానీ
వ్యోమము గాలించిన ది
క్సీమల బరసూర్యు డెవఁడు చిక్కఁడు దృష్టిఁ

నీదు సందేహమున గొంత నిజము గలదు,
ఈ ప్రపంచమునకు నేన యినుఁడ నౌదు,
తక్కు భాస్కరు లూహింప దరముగాని
దూరమున నుంట జుక్కలై తోఁచుచుండ్రు.

వారి చుట్టును గ్రహములు భ్రమయుచున్నె?
వారలకు నిట్టి ధరణులు ప్రజలు గలరె?
అంద రర్కుల గుత్తిలోఁ నణఁచుకొన్న
విశ్వకర్తర మది యెంతవిస్తృతంబొ

చాల సూర్యు లేకాకులై సంచరింత్రు ,
కొందరను బట్టి గ్రహము లందందు దిరుగు ,
ఉష్ణ మనుకూలసిద్ధమై యొప్పుకతన
బ్రస్తుతము ధాత్రి గొనసాగు బ్రాణిసృష్టి

వసుధ నంతట నెందరు ప్రజలు గలరొ
అన్ని తారక లొప్పారు నాకసమున ,
ప్రాత తారలు చల్లారి భస్మమైన
గ్రొత్త తారలు పుట్టు నేకోణమందొ.

విశ్వవైశాల్య మింతని విశదపరుప
వలనుపడబోదు నావంటివానికైన ,
నిఖిల సౌరకుటుంబముల్ నియతి లేక
చెదర జల్లిన విధమున గుదిరియుండు

అరయ నిరువదిలక్షల యంతరీప
విశ్వములు గ్రాలు బ్రహ్మాండ విపులకుక్షి ,
నందు నొక దీవి నారాజ్యమా గుమార;
యితర దీవుల కిట్టులే యినులు గలరు.

*మనకు దగ్గరగా నున్న యినుని రశ్మి
ధరణి జేరంగ నైదేండ్లు జరుగివలయు,
దూరతములైన సూర్యుల దొరగు కాంతి
ప్రాకు బహుగాల్గుకోట్ల వర్షముల నిలుపు

ఎనిమిది నిమిషంబులలో
ననయము మత్కాంతి భూమి కరుగుచునుండున్,
గనుగొనుము పోల్చి యెంతటి
ఘనవిస్తృతి గలదొ విశ్వకర్పరమునకున్

ధరణికన్న నే దశలక్షల తరము లెచ్చు,
మరియు నాకంటె దశలక్షతరము లెచ్చు
గలుగు నెన్నెన్నొ తారలు గలవు చదల,
అన గొనయు లేని యీసృష్టి కంతు లేదు.

ఇది యెట్లు సంభవించును ?
మొదలుం దుది లేని దొకటి మొనయునె ? శంకా
స్పదమగు మీమాటలు, న
య్యది యెటు లూహింపవచ్చు నన, రవి యనియెన్.

* కాంతి ఒక సెకండునకు ౧౮౬౦౦౦ మైళ్లదూరము ప్రసరించును.

దారల్ పుట్టును, చచ్చి భస్మమగు, దద్భస్మంబె వేరొక్కయా
కారంబుం గొని నూత్నజీవనముతో గంపించు, గల్లోలినీ
పూరం బింకియు బాష్పమై జలదమై పూరించు వర్షంబు, నీ
దారిన్ విశ్వ మనంతరజ్జువటు నిత్యంబై భ్రమించుంగదా.

స్థితియు రూపంబు మారును జేటు లేదు
అసలు వస్తువునకు నెప్పు డరయుమోయి,
మంటిగోడ వాన గరంగి మన్నుగాగ
అదియె పరగృహనిర్మాణ మందు నొదవు.

సృష్టి లేని క్షణంబు నూహింపలేము,
విలయ ముండని త్రుటిని భావింపలేము,
ప్రతినిమేషము భిన్నాంబుపూర మగుచు
బారు జీవనది యగు విశ్వంబు సఖుడ.

భానుకుటుంబములకు నా
భానుల కటు తప్పకుండ బ్రళయము గల్గున్,
గాని, యిటు విశ్వమంతకు
నేనాడును లేదు విలయ, మిది సత్యంబౌ.

అన విని గర్వలేశము హృదంతరమందు జరింప, లోన నే
ననుకొనుచుంటి సూర్యుని నియంతృత రాజ్యము విశ్వవీధిలో
అణురజమంత యా ననుచు, నంత వసుంధర జ్ఞప్తిరాగ సి
గ్గున దల వంచి నాతలపు గూఢముగా సవరించి పల్కితిన్

ఇంతటి సత్యప్రియులను
ఇంతటి నిర్గర్వమతుల నెందును గన, మీ
స్వాంతంబున గాంతాళము
చింతాకంతయును లేక చెప్పితి రిటులన్,

నాకన్నన్ మహనీయులైన రవు లున్నా రన్న మీమాటకున్,
నాకం జోద్యము గల్గె, నస్యరవి యౌన్నత్యంబు నిష్కైతవ
ప్రాకామ్యంబున వర్ణనల్ సలుపు స్వార్థత్యాగసంపత్తి మీ
ధీకారుణ్యము గౌరవంబు దెలుపుం దెల్లంబుగన్ భాస్కరా

పలుమరు నీరజాతహితు బ్రస్తుతియించి, యనంతరంబు మీ
వలన ననంతవిశ్వపరిపాలనగు ప్తసమస్త ధర్మముల్
వెలితి దొలంగ వింటి బహువిజ్ఞత చేకురె, నైనగాని మా
యిల మిము వీడి యవ్వల నెటెట్టుల నుండెనొ చెప్ప వేడెదన్.

తెలుగు ముద్దుల కూతురు గౌరిదేవి
చిన్నదయ్యును వయసులో మిన్నదయ్యు
ప్రాచీనకావ్యముల పరిశీలించు వ్యుత్పత్తి
మహిళాలోకము వెలుంగ [illegible] ప్రకాశి.

[illegible] చే విన్నప మాచరింప [illegible] నైపుణ్యంబు [illegible] పాండిత్యంబు ని
ఘనవిజ్ఞాన [illegible] మయుగ ప్రకాశించు [illegible]
చిర మూర్ధన్యుల్ పరిణాయమున [illegible]
వినవో ఓ కవి [illegible] తపస్వి, యని [illegible] గథారంభమున్

ధరణి [illegible]న్నారు కోర్కె లెత్తి [illegible]ములపు..
గండరించెను స్వామిని [illegible] వీక,
నెత్తురుం గండ లోక [illegible] నెలవుకొంచెను
చంద్ర యద్యాప్తత త్త్వంబు అనయమందు.

విధివశంబున దనువులు వేరుపడియు
ప్రేమగాత్రాలు [illegible] మనములగు,
[illegible]
అవని నాచుట్టు దిరుగ చక్రానువృత్తి

ఈవిధి బెక్కువత్సరము లేగిన బైకొను నగ్నికీలలుం
దీవరమైన క్రొంబొగలు దిక్కుల దాపము రేపు వేంద్రముం
జావ, గ్రమక్రమంబుగ బ్రశాంతత నొంది, తటాక మెండ బై
పై వడబారి కర్దమము పక్కులుగట్టెడుపొల్కి జూపడెన్.

లోలోనం బరితప్తమై ద్రవము కల్లోలించి యుత్క్షిప్తమై
రాలం, గన్నుల పండువై తనరె ధారాయంత్రనాళోద్గిర
త్తాలోత్తాల జలప్రకాండ మన, దద్ధారారసంబుల్ పయిన్
జాలుల్వారి వటించి గట్టిపడి రాచట్టుల్గ మున్నేర్పడెన్.

దినదినము గల్గు భూకంపతీవ్రతలకు
బైని బెరడులు పెటిలి లోపలకు గ్రుంగి
శాకకు గరంగి క్రమ్మర గల్లుగట్టె,
అట్టి కల్లులె గిరులకు నడుగుబందు.

తొలుసృష్టి బండ లెట్లగు?
జలమని కొందరు వచింత్రు, సత్యం బేదో
పలుకుమ యని నే వేడిన
జలజాతాప్తుండు సంతసంబున నుడివెన్.

అతిగ దీండ్రించు వేడిమి నవని కాగ
నీర మచ్చోట నెట్టుల నిలువ నేర్చు?
బాష్పరూపంబుగా నభోభాగమందు
నంతరము లేక యెల్లెడ నాక్రమించు

జరిగె బెక్కేడు, లుష్ణాతిశయము కొంత
తొలగె, నావిరి తడివారి తొలకరింప
అంతరాగ్నికి దప్తమౌ నవని బడిన
యంబుబిందులు చుయ్యని యావిరయ్యె

గుంట మిట్టలు గండులు గుట్టలునుగ
ధరణి యెల్లను విషమమై పరగుచుండె,
అగ్నిపర్వాల శిఖరంబు లచ్చటచట
గడుపులో మంటలను వెళ్లగ్రక్కుచుండె

కరగిన శిలాద్రవంబు ఉప్పరము జిమ్మ
లోన గొన్ని తలంబులు లోత్తలగుచు
పైన గట్టిన రాచట్టు పగిలి క్రుంగి
వెడలుపైన పల్లంబులు గడలుకొనియె.

నిన్న జూచిన తలములు నేడు చూడ
గనుగొనగరానియటు పూర్ణ్య[illegible]ముంపు ,
క్షి[illegible]జలజగును భిన్నవికారములగు
జెంపుచుంతెను [illegible] విచ్ఛిన్నగిరుల

మొయిలుగప్పెను, వానలు ముసరుచెప్ప
ధరణిపయి దాటియూ[illegible]త్తుదాక నొరిశి
ఆవిరిం బోగ గాలి కుయ్యాలలూగ
మత్తరాంశుప్రసరంబు మరుగువెట్టె

అంతట నాదిమప్రకృతి యాకులభావిక ఖిలసంబు ను
ద్ధాంతముగా జెలంగె, జలధి పొంగుచుం [illegible]న వానట్టై, ది
గ్దంతుల ఘింభమున్ పగులదన్నెడునట్టుల వజ్రపాతముల్
ఇంలకు [illegible]ంతకుం బ్రబలె, హెచ్చె సమీరవిహారదర్పముల్.

వానిటను బన్నాలు పర్రితెల్ల
వింటి వారి[illegible]లడ్డ్రి, అంటయుంపి
అవని గల యుబ్బా[illegible]తా [illegible]ముట [illegible]లపె
యొక యపూర్వరసాయనయోగి మెరిసె.

శ్యామలాపాంత కిరణసంస్పర్శనమున
జలధియోగల యూరెప్పుంబు పూచె,
మందమనిలను అల్లార్చ రాగి కరి
[illegible]దనుడు [illegible]ల [illegible] వెలుం[illegible]టయయ్యె.

అంబుల రశ్మి ప్రసారణముగైన సూక్ష్మ
జీవు లెన్నెన్నొ ప్రభవించి చెదరిపోయె,
అలలపై తేలి యంబుల కరిగె గొన్ని
అడుగుభాగంబు మరికొన్ని యాశ్రయించె

అన విని నే ప్రశ్నించితి
వనజాప్త, ఇట్లైన ధ్యేయమునో! జీవం
బెనయునది సూక్ష్మమయ్యెను
జనియించుచు నెంతు వ్యాప్తిరసాయనశక్తి

చేతనాచేతనవిచారసిద్ధి గన్న
సత్యవిమలకు దీని సంశయము లేదు,
కాని, మనుజుల కింక నాజ్ఞానశక్తి
కలుగ, దొక వేళ నికముందు గలుగవచ్చు.

అట్టులైనను దేవుని కాటవిడుపు
నిచ్చి పంపించవచ్చు నోయినుడ! సృష్టి
యాదిశక్తికృతం బని యంటి వపుడు,
ఇటు రసాయనశక్తి యిం దేల వచ్చె?

ఆదిశక్తి యన్నను దైవ మన్న నొకటె,
మాటభేదమె యసలులో మార్పు లేదు,
ప్రకృతిపురుషులు క్షీరనీరంబులటుల
కలసి, యవిభాజ్యులై యైక్య మొలసియుండ్రు.

ప్రకృతిపురుషు లన్నను రెండు వ్యక్తులటుల
వేరు గాదోయి యొకదాని భిన్నదశలె,
ఆదిశక్తి యటంటివి మున్నటిదాని,
అయిన, నిపు డేమి తలక్రిందు లరసి తీవు?

* కాలావకాశములు ము
న్నోలిగ భిన్నంబులయ్యు నుత్తమశాస్త్ర
జ్వాలాతప్తమయి కరగి
మేళకమయి యొక్కటాచు మెలగవె నేడుగ?

* కాలావకాశములు – Time and space.

దైవమన సృష్టిబాహ్యమై తనర దేవుడు ,
అణువునందును బ్రహ్మాండమందు నేక
సరణి నాశక్తి వ్యాపించి సర్వసృష్టి
హేతువయి నిత్యవిశ్వసంసృతిని నడపు.

అటు రసాయనక్రియలకు నడుగుబందు
అణువె యాటను లేదె యం దాదిశక్తి ?
కార్యకారణబంధంబు గడవరాని
సృష్టిసూత్రంబు , నిత్యమై చెలగునోయి.

తన రూపమునకు బ్రతికృతిగ
య[illegible] మనుజుని సృష్టిచేసె నాదిమదేవుం
డని పలికితీవు , మనుజుడు
తన రూపమె యంటగట్టె దైవంబునకున్.

పిల్లి యూహించు దేవుని బిల్లియటుల
నక్కకున్ దేవు డుండిన నక్కరూపె ,
అన్ని రూపంబు లెత్తెడి యాదిశక్తి
కొక్క రూపమె ప్రియమయియుండ నేల ?

అని యిటు సూర్యు డాడిన దదర్థము చక్కగ బోధగాక నా
మనము కలంగి రేఁగి విసుమానము సంశయ ముప్పతిల్లె, దే
వుని విషయంబు లెందు దుదిపోవవు, రావుఁజు కొఫ్ఠమట్లు ని
త్యనవములై చిరంతనములై కననౌ నెవ రెన్ని చెప్పినన్.

పొద గదలు తీవ లాగఁస,
మొదలిడ నీచర్చ యింక ముగియక సాగుం,
గదలెడు దరణియు, నూరక
వదరక శేషంబు వినుట భావ్య మటంచున్

ప్రథమమున సూక్ష్మజీవులు ప్రబలె నంచు
నంటి రామీద నేమయ్యె నానతిందు,
చిత్రచిత్రంబుగా నొప్పు సృష్టిచరిత
వినవలతు నన్న సూర్యుండు వినిచె నంత

జననంబు మాతృకార్యము
తనుభంగము సంతువృద్ధి తత్ క్షణమందే
కొనసాగు సూక్ష్మజీవుల
కనయము, నిటు లకు లేడు లరిగినపిదపన్.

పరిసరంబుల భేదంబులట్టి వాని
యందు ప్రత్యేకతలు కొన్ని వ్యక్తమయ్యె,
అంచు నున్నవి పచ్చని యాకుప్రలయ్యె,
క్రింద నున్నవి పెరె యాకృతులు వడసె.

అంచుల బచ్చని యాకుపూల
సంచయములు చేరి బా[illegible] లకయుటు వ్యా
పించి విరుపాచి పట్టిన
సంచున బయినీట విరివి సాగుచునుండెఁ.

మిగత యణువులు కంటికి దగులున[illegible]ల
క్రిములుగా మారి రణము మొనయుచుండె,
జీవనస్పర్ధ సామాన్యచేష్ట యాట
బలము గలయవి దుర్బలములను మెసవు.

కడలినీర మింకను ధాతుకలిత మయ్యె,
శీతవాతోష్ణపరిసరస్థితులు మారె?
అనువుపడని బహుప్రాణు లంతరించె,
అన్యజీవులు మార్పుల ననుసరించె

నాచుతీవల గొమ్మలు ననలువెట్టి
వనధితరుజాతులై మున్ను పరిణమించె ,
అడుగుబురదను సున్నంబు గడలుకొనుట
పగడతీగలు గుల్లజీవములు పుట్టె

ఉదధియప్పుడు గాఢమై యుండుకతన
వర్షఋతువుల బెల్లుబ్బి పైకి బార
బ్రక్కపడియలు గుంటలు పర్రలందు
బ్రాణికోటులు నాచుతీవలును జేరె.

అంత గాలానుసరణి నిరస్థికములు
పలుతెరగులైన జలచరములు జనించె,
జల్లిచేపలు పీతలు సలిలవృశ్చి
కములు న తలు జలగలు గండరించె

పడియలలోనదప్ప బెరపట్టుల పృథుము లేవి లేవు, మీ
పుడమియు బచ్చవారక యపూర్వమరుస్థలమట్లు చూపడెం,
బాడవుగ దాటిబోదెలిటు పుట్టియు బ్రమాకులు, పూలు పండ్లు చో
ప్పడవు, తరుప్రకాండముల బాచియె యాకులుగా జిగిర్చెడున్.

జల మింకిన పడియలలో
నిలిచిన భూజములు కొన్ని నెలలు వడివడఁ
అలవాటుపరచుకొని య
వ్వల నిర్జలభూమి మొలచి వర్ధిలుచుండెఁ.

జలనిధి బుట్టి వెన్నెముకచట్టము గల్గిన చేప, లవ్వియే
యిల గల సర్వజంతువుల సృష్టికి మూలమటన్న, వింతగా
దలచి యిటంటె నోతరణి, తథ్యమె? పూర్వు మానవావళుల్
కలిగిరి కోతిసంతతులుగా నని చెప్పితి రిందు కేమనన్.

వినుమోయీ, సర్వంబును
వినుటకు మున్నేల యింత వేగిరపడగఁ,
గనుగొందు వీవె చెపలు
వననిధి విడి బయలుప్రాకివచ్చినవిధముఁ.

పడియల నీర మింకి వడబారిన పంకము నందు గూరికొం
చడుగున నుండి గాలికయి యూదల లెత్తుచు బీల్చుచుంట నే
ర్పడె దను దేహమందు నిరుప్రక్కల నూపిరితిత్తు, లాపయిం
బొడమెను వాని సంతతుల బూర్వముకంటెను గొన్ని భేదముల్.

గాలిపీల్చుట పొడినేల గదలుచుంట
ఎండవేడికి దాళుట యెగిరిపడుట
నలవడఁగొన్ని నూత్నమత్స్యముల సంతు
బయట నీటను నడయాడ వలతు లయ్యె.

అక్కరను బట్టి రెక్కలయందు మార్పు
కలిగి లతుల వేండ్లకు గాయతోట
జలచరత్వము నానాట సమసిపోయి
భూచరత్వము సమకూడి బొదలె నవియు

ఇలపయి వింతవింతల మహీజము లుద్భవమయ్యె బోదెలం
గలిగె బెరళ్లు నాకు లాడికమ్ముగ గొమ్మల నిమ్మడించె, భూ
స్థలిని అరణ్యముల్ బలిసె, దామరలంపలు గాక దోమ లీ
గలు పురుగుల్ చిమాటములు కాటుక పీసలు పుట్టి వెల్వడెన్.

బయట నీట జరించెడు పాము తేలు
కప్ప త బేటిజాతులు కానిపించె,
నవియు గొన్నేండ్లకు నరణ్య మాశ్రయించె,
జలధిజీవులు మెట్టవాసంబు గాంచె

తొండలు [illegible]ల్లులు నలికిచు
తండంబులు ఉద్భవించి [illegible] మారెన్,
నొం[illegible]కొన [illegible]ండె [illegible]
[illegible]

[illegible]
[illegible]
[illegible]
యాబ[illegible] వెస[illegible] [illegible]ములు

వాలము త్రిప్పికొట్టి బెనుప్రేల నరము [illegible]కె [illegible] నే
[illegible]కాలయమంత్రివర్గ[illegible] లచ్చట [illegible]లుచు, [illegible]క [illegible] ముల్
[illegible]ఖిల నెత్తి యున్నతపు గం[illegible]ర [illegible]చన [illegible]ని [illegible]
[illegible]త్రాలును [illegible]టి కంప, వన[illegible] నా[illegible]రజంతు [illegible]లెడిన్

కా[illegible]నమంత నాసురమ్మృగంబు మరొక్కటి గానిపించ [illegible]
[illegible]నిన [illegible]వహ్ని వలె [illegible] యన [illegible] ముల్
దా[illegible] దాకొని [illegible]
[illegible]ముల [illegible]కముల [illegible]ముల్.

తోకతోకలగించి తునుపంగమెలివెట్టి
యనోన్యబలశక్తులరయలాగు,
లాగి పట్టునడల్చి వేగంబ పయినిక్కి
యొండొండు గొంతుక లొడిసికొరుకు,
కొరికి లోదనియక కుయివెట్టి గర్జించి
పొట్టలో దలబెట్టి నెట్టిపొడుచు,
పొడిచి క్రిందకునొక్కి పొర్లింప నదిలేచి
తోక గిర్రని త్రిప్పి తుళ్లు రేపు,

రాతితిప్పల దొరగు నిర్ఝరములట్లు
కాయమున నెత్తు రూటలు గారుచుండ
అలసి సొలసి యం దొక్కటి యంతరించు,
ఇంకొకటి తెప్పిరిలి వన మేలుచుండు

గాలికి నెండకుం దరుచుగా జడివెట్టిన నీటి ధాటికిన్
రాల గరంగు ధూళి కుధరంబుల బేరిన బంకమన్ను జం
బాలము గాగ నెల్లెడల బారి కుజవ్రజ మున్న పల్లవుల్
నేలలు నిండ నందు రమణీయసుమంబులు పూచె వల్లులన్.

ఎగురగల పాము లుడుతలు వృద్ధిచెందె,
పలువిధములైన గబ్బిళములు జనించె,
అవల నీకలు రెక్కలు సంకురించి
గగనచరపక్షిజాలము కానిపించె

నిసువులకు జన్నుగుడిపెడు
పసరంబులు కరితురంగవర్గంబులు ముం
గిసలుఁ జింకలు సింగము
లెసగెను, వచియింప నలవియే యవి యెల్లఁ

విపినచరమర్కటంబులు వేనవేలు
తెగలుగా నయ్యె బరిసరస్థితుల బట్టి,
ఆకృతుల లావుపొడుగుల నాచరణల
నలవడియె భేదగతులు కాలానుసరణి.

వానిలో వాలహీనములైన నాల్గు
జాతులు క్రమక్రమంబుగ జననమొందె,
అందు నొక జాతి వానర మవయవముల
బోలికల మానవునకు దాపునకు వచ్చు.

ఆ నవీనవాసరసంఘ మన్నికడల
కేశ తెగలుగ విడివడి వృద్ధిగాంచె,
అందు నొకటి తెగసంతతి యగుచు నేడు
సంచరించెను మానవజాతు లెల్ల

వానరమునుండి యాదిమానవ [illegible]
పరిణమించుట కొక కోటి వత్సరములు
పట్టె క్రొమాగ్నాను వాని నాగ
రకత ముప్పదివేల వర్షముల నాడు.

ఆది చేతిగాణువు జన్మమొందాది
సాగులదక్కొస్తు [illegible] బొంకెనే
[illegible] లమునుండి [illegible]
వర్ధిలుచు భూ[illegible] [illegible]

[illegible] వెల్ల [illegible]
[illegible] వచ్చె [illegible],
[illegible] యున్న [illegible], [illegible] గృతజ్ఞతాయతిం
[illegible] సమస్తములల్ [illegible] నెట్టన్నరీతిగ[illegible].